

వైద్య శిబిరంలో జేఎన్‌టీయూ అధికారులు, వైద్య సిబ్బంది

# జేఎన్‌టీయూలో ఉచిత కంటి వైద్యశిబిరం

హైదరాబాద్ సిటీ, మే15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య, రక్తదాన శిబిరాలను ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. విశ్వవిద్యాలయంలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఈ కార్యక్రమాలను జాతీయ సేవా పథకం విభాగం (ఎన్ఎస్ఎస్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించాయి. మెడివిజన్ ఐకేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షా శిబిరంలో కంటి పాపలను వ్యాకోచింపజేయాల్సిన అవసరం లేకుండానే రెటీనా చిత్రీకరణను వేగంగా తీయగలిగేలా, స్మార్ట్‌ఫోన్ ఆధారిత హ్యాండ్‌హెల్డ్ పరికరాలను వినియోగించారు. వైద్య శిబిరంలో రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, వైద్యాధికారి ప్రభావతి, కన్సల్టెంట్ ఫిజియో థెరపిస్ట్ నిహారిక, లైబ్రేరియన్ రూప్‌సింగ్ నాయక్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో వైద్య శిబిరం ఏర్పాటు

బాలానగర్: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం జేఎన్‌టీయూహెచ్‌లో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటే సంపదను కాపాడినట్లేనన్నారు. కళ్ల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, వైద్యులు సి. ప్రభావతి, నిహారిక, ప్రొఫెసర్‌లు రూప్‌సింగ్ నాయక్, ఎం. శోభారాని, తదితరులు పాల్గొన్నారు.

**పుస్తక ప్రదర్శన ప్రారంభం**

గ్రంథాలయ దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను వీసీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటున్న యూజీ,



**కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వీసీ కిషన్ కుమార్ రెడ్డి, తదితరులు**

పీజీ, ఫార్మసీ కోర్సులకు చెందిన 8 మంది విద్యార్థులను 'విజయవంతమైన పుస్తక పాఠకులు'గా గుర్తిస్తూ సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Krishna Goud

# పుస్తక పఠనాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలి



పుస్తకాలను పరిశీలిస్తున్న వీసీ టీకేకే రెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: పుస్తక పఠనం మంచి అలవాటని దీన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జేఎన్‌టీయూ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 2025-26 ఏడాదికిగాను యూజీ, పీజీ, ఫార్మసీకి చెందిన 8మంది విద్యార్థులు పుస్తకాల పఠనంలో ముందు వరుసలో ఉన్నందుకు 'సక్సెస్‌ఫుల్ బుక్ రీడర్స్'గా పరిగణిస్తూ వారిని వీసీ సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. గ్రంథాలయంలో 'జ్ఞానం-సామాజిక సేవ' అంశంపై జేఎన్‌టీయూ కాకినాడ మాజీ వీసీ డాక్టర్ జి. తులసిరాందాస్ ప్రసంగించారు. గ్రంథాలయాలు కమ్యూనిటీ ఇంటెలిజెన్స్ సెంటర్లుగా మారాయన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్, లైబ్రేరియన్లు రూప్‌సింగ్‌నాయక్, ఉషా రాణి, డిప్యూటీ లైబ్రేరియన్ లలిత పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన

కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చందన మాట్లాడుతూ.. పుస్తకాలు విజ్ఞానాన్ని పెంచుతాయన్నారు. పుస్తక పఠనంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పలువురు విద్యార్థులను సత్కరించారు. వైస్ ప్రిన్సిపల్ కరుణాకర్, లైబ్రేరియన్ మధుసూదన్ పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎన్.చందన తదితరులు

# విద్యార్థులు, అధ్యాపకులకు వైద్య పరీక్షలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం వర్సిటీ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరం నిర్వహించారు. వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తదితరులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పలువురు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరసింహారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.ప్రభావతి, డాక్టర్ నిహారిక, ఎన్‌ఎస్‌ఎస్ సెల్ సమన్వయకర్త శోభారాణి తదితరులు పాల్గొన్నారు.